ఆర్టీసీ డ్రైవరుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఈ నెల 27న విజయవాడ ఆటో నగర్ డిపోకి చెందిన బస్సును కావలి వద్ద కొంత మంది వ్యక్తులు మూకుమ్మడిగా అతి దారుణంగా డ్రైవర్‌పై దాడి చేయడం పట్ల అమలాపురం డిపోలో జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఆదివారం కార్మికులు, కార్మిక నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, గేటు మీటింగ్ నిర్వహించి, కావలిలో డ్రైవర్ పై దాడి చేసిన వారి పై కఠినంగా శిక్షంచాలని యాజమాన్యం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలాపురంలో గేట్ మీటింగ్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాయింట్ ఏక్షన్ కమిటీ నాయకులు పీవీ రమణ, చిరంజీవి, పి రాంబాబు, దొరబాబు, పిఎన్‌కెడి రావు తదితరులు నాయకత్వం వహించారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- డీఎస్పీ వర్మ

విశాలాంధ్ర, కొవ్వూరు : పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొవ్వూరు డిఎస్పి వర్మ అన్నారు. స్థానిక లిటరరీ క్లబ్ లో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వర్మతో పాటు పోలీసులు రక్తదానం చేశారు.ప్రజల భద్రతతో పాటు సమాజంలోని శాంతిని కాపాడే పోలీసులు రక్తదానం పట్ల స్పందించడం అభినందినీయమన్నారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన వారిలో పట్టణ సీఐ జగదీష్ కుమార్ ఎస్సైలు వెంకటరమణ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని దర్శించుకున్న కొత్తపేట డీఎస్పీ

విశాలాంధ్ర - అయినవిల్లి : కొత్తపేట డిఎస్‌పి కె వెంకట రమణ సతీసమేతముగా ఆదివారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఛైర్మన్ గుత్తుల నాగబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రముతో సత్కరించారు. ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసారు. వారి వెంట స్థానిక ఎసై సురేశ్ బాబు ఉన్నారు. అలాగే రాజమహేంద్రవరం బొమ్మూరుకు చెందిన ఈమని శ్రీఆద్య కుటుంబ సభ్యులు విఘ్నేశ్వర స్వామిని దర్శించుకొని శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.10,116/-లు విరాళం ఇచ్చారు. వారికి ఆలయ ఛైర్మన్ గుత్తుల నాగబాబు విఘ్నేశ్వరస్వామి వారి చిత్రపటంను అందజేసారు.

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర కొవ్వూరు : కేరళ కొచ్చి లోని మూడు చర్చిలో జరిగిన బాంబు దాడులను తీవ్రం ఖండిస్తున్నామని మాలమహాసభ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ తెలిపారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలం అవుతుందని పేర్కొన్నారు మణిపూర్ సంఘటన మరువకముందే కొచ్చిలో ఇ సంఘటన జరగటం దారుణం మన్నారు దేశంలో ఒకపథకం ప్రకారం క్రైస్తవులపై హింసాత్మాక సంఘటనలు దాడులు జరుగుతున్న యని పేర్కొన్నారు ఇ ఘటన పై పూర్తి స్థాయి విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమేండ్ చేసారు.

ప్రతి ఇంటికీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - అంబాజీపేట : భవిష్యత్తు గ్యారంటీ-బాబు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నవంబరు ఆరో తేదీ నుండి 45 రోజులు పాటు క్లస్టర్ల వారీగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. ఆదివారం పుల్లేటికుర్రులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 45 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన బాండ్లను ఇంటింటికీ అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల అనంతరం అధికారం తమదేనని ఇప్పుడు గ్యారెంటీ ఇచ్చిన అన్ని పథకాలు అమలు చేయడానికి ప్రజలకు ముందే తెలియజేయడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ ,తెలుగుదేశం పొత్తు అనంతరం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మరో నాలుగు అంశాలు జతచేయడం జరుగు తుందన్నారు. వైయస్సార్ పార్టీ చేష్టలకు ప్రజలందరూ విసిగిపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు జల్లి బాలరాజు, దాసరి శ్రీనివాస్ నాయకులు పెదపూడి శ్రీనివాసరావు, యనమదల రాజబాబు, దొమ్మేటి ప్రభాకర్, తిరుమనాధం హనుమంతరావు, పెచ్చెట్టి హరిబాబు, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ హెల్త్ క్లబ్ దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్వర్యంలో ఆదివారం పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరం కళ్యాణ్ డెంటల్ హాస్పిటల్ వైద్యులు ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి రావాలని సూచించారు. దంత పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ, రిటైర్డు ఉద్యోగుల అధ్యక్షులు చంద్రమౌళి వెంకట శాస్త్రి, కార్యదర్శి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలంలోని క్రరి వానిరేవు గ్రామపంచాయతీ పరిధిలోని అమలాపురం ఎంపీ చింతా అనురాధ (ఎంపీ ల్యాండ్స్) నిధులతో మరియు ముమ్మిడివరం శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సహకారంతో సుమారు 10 లక్షలతో వాటర్ ట్యాంక్, బూరుగుపేట ఎస్సీ కాలనీ సిమెంట్ రోడ్డు పనులకు సర్పంచ్ కాశి భాగ్యలక్ష్మి జగపతి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గిరిగి వీర దుర్గ కుమారి పాణి, ఉప సర్పంచ్ అల్లం నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు చింతానాగ మునీంద్రరావు, మోర్త వీరసూర్యం, వైసిపి నాయకులు అయినవిల్లి ఆనందరావు, కాలాడి దుర్గ ప్రసాద్, మోర్త గంగాజలం, పెన్నాడ పెద కాపు, చుట్టుగుళ్ల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర కొవ్వూరు : నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై వైకాపా నాయకుడు దాడి చేయడాన్ని కొవ్వూరు ఆర్టిసి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం డిపో ముందు ఆందోళన వ్యక్తం చేస్తూ సిబ్బందిపై దాడులను ఖండించారు. ముమ్మందు ఇటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి ఇంపు ప్రజలకు కంపు

- వార్డుల ప్రజలకు నరకం చూపుతున్న వ్యర్థాలు కాల్చే పొగ
- ప్రజల గోడు పట్టని మున్సిపల్ పాలకులు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణ ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న అమలాపురం మునిసిపాలిటీ తమ నిర్లక్ష్యంతో ప్రజల్ని రోగిష్టి వారిగా చేసేస్తోంది. మున్సిపాలిటీలో 27, 28, 29 వార్డుల ప్రజలకి ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న డంపింగ్ యార్డు అనేకమందిని తీవ్రమైన రోగాల బారిన పడేసి ఆసుపత్రుల పాలు చేస్తోంది. మున్సిపాలిటీలోని పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ఇళ్లు నుండీ సేకరిస్తున్న వ్యర్ధపదార్ధాలు, చెత్త(తడి, పొడి) మొత్తం కలిపి మున్సిపాలిటీ ఆదేశాలు మేరకు అమలాపురం ఓఎన్జిసి బైపాస్ రోడ్డులో అనధికార డంపింగ్ యార్డ్‌లో వేస్తున్నారు. ఇలా కొన్ని సంవత్సరములుగా ఈ చెత్త ఎక్కువైపోయి కొన్ని కిలోమీటర్ల వరుకు విస్తరించి డంప్ ప్రదేశంగా తయారయింది. పేరుకు పోయిన చెత్తని తొలగించకుండా నిప్పు పెడుతుండటంతో రావణ కాష్టంలా కాలుతున్న చెత్తనుంచి వెలువడుతున్న దట్టమైన పొగ సమీప మూడు వార్డుల ప్రజలకి రాత్రి పగలు తేడా లేకుండా నరకాన్ని చూపుతోంది. దానికి తోడు బైపాస్ రోడ్డుకు ఇరువైపులా చెత్త పోగులుగా పెట్టి ఉంచారు. కొన్ని నెలలుగా రాత్రి సమయంలో ప్రతి రోజు నిప్పు పెడుతున్నారు. ఆ మంటలు వల్ల ఏర్పడే పొగని పీల్చడం వల్ల దగ్గర్లో నివసిస్తున్న కుటుంబాల్లో వృద్ధులు, పసిపిల్లలకు ఊపిరితిత్తుల వ్యాధులకు గురై సంబంధిత వ్యాధులు మొదలయ్యాయి. అనేకమంది తరచూ ఆసుపత్రి పాలవుతున్నారు. ఈ విషయం పై అనేకసార్లు మున్సిపల్ కమిషనర్‌కి తెలియజేసినప్పటికి చెవిటివాని ముందు శంఖం ఊదిన చందాన తయారయింది. అమలాపురం మున్సిపాలిటీలో ఏ సమస్య వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో తెలియక పట్టణ ప్రజలు అల్లాడిపోతున్నారు.

ఉప్పాడలో అగ్నిప్రమాదం

- మంటల్లో కాలి బూడిదైన 3 ద్విచక్ర వాహనాలు, వలలు
- 15 లక్షలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ గ్రామం నాయకర్ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం, ఉప్పాడ గ్రామానికి చెందిన మైలిపల్లి అప్పారావు రేకుల షెడ్డులో కొందరు మత్స్యకారులు చేపలు వలలు అక్కడ ఉంచుతూ ఉంటారు. అదే ప్రదేశంలో కొందరు ద్విచక్ర వాహనాలు కూడా అక్కడే నిలుపుదల చేస్తూ ఉంటారు. అయితే ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగి రేకుల షెడ్డులో ఉన్న వలలు, 3 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. మంటలు రావడంతో గమనించిన స్థానిక మత్స్యకారులు పిఠాపురం అగ్నిమాపక సిబ్బందికి, స్థానిక సర్పంచ్ ఉమ్మిడి మేరీ జాన్‌కు సమాచారం అందచేయడంతో హుటా హుటిన అక్కడకు చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే ద్విచక్ర వాహనాలు, వలలు మంటల్లో కాలి బూడిద అయ్యాయి. ప్రమాదం షార్ట్ సర్క్యూట మరి ఏదైనా కారణం వల్ల జరిగిందా అనే కోణాల్లో అగ్నికిమాపక సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో సుమారు 15 లక్షలు నష్టం వాటిల్లినట్లు స్థానిక మత్స్యకారులు తెలియజేశారు. తమ వలలు, ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతి అవడంతో లబోదిబోమంటున్న బాధితులు.

దేవదాస్ కుటుంబాన్ని పరామర్శించిన హోం మంత్రి వనిత

విశాలాంధ్ర, కొవ్వూరు : కొవ్వూరు మండలం వాడపల్లి గ్రామంలోని చెల్లె దేవదాసు కుటుంబాన్ని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత పరామర్శించారు. దేవదాస్ భార్య, దిలీప్ కుమార్ తల్లి అయిన మరియమ్మ (చిన్ని) ఇటీవల కాలంలో ఆకస్మిక మృతి చెందారు. హోంమంత్రి తానేటి వనిత ఎంపిపి కాకర్ల నారాయుడు స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుమారుడు దిలీప్ కుమార్ ను హోంమంత్రి ఓదార్చారు. లోకంలో అమ్మ ప్రేమను ఎవరు తీర్చలేరన్నారు. వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని హోంమంత్రి భరోసా ఇచ్చారు.

తాతారావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జవహర్ జవహర్

విశాలాంధ్ర కొవ్వూరు : తెదేపా నాయకులు న్యాయవాది దుగ్గిరాల తాతారావు కుటుంబసభ్యులను మాజీ మంత్రి జవహర్ పరామర్శించారు. ఇటీవల మరణించిన దుగ్గిరాల తాతారావు తల్లి దుగ్గిరాల సరస్వతి చిత్రపటానికి నివాళులర్పించారు. దీర్ఘకాలంగా దుగ్గిరాల సరస్వతి అనారోగ్యంతో బాధపడుతూ అక్టోబర్ 25న తుది శ్వాస విడిచారు. ఈమేరకు జవహర్ వారి కుమారులను కలిసి పరామర్శించారు.

గడపగడపకు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్

విశాలాంధ్ర - కాట్రేనికోన : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లక్ష్మీవాడ పంచాయితీ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా లబ్దిదారులకు అందుతున్న పథకాలను ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలను తెలియచెప్పడమే ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నేల కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు నల్లా నరసింహ మూర్తి, స్థానిక సర్పంచ్ చోల్లంగి శ్రీలక్ష్మి వెంకటేశ్వరరావు, హితకారిణి సమాజం చైర్మన్ కాశి ముని కుమారి, ముమ్మిడిరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశి హనుమంతరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సంసాని నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, సర్పంచ్ మల్లాడి బాబ్జీ, ఎంపిటీసిలు బీర ధనంజయ, అక్కల శ్రీదార్, సొసైటీ అధ్యక్షులు అక్కల శివరామకృష్ణ, యస్సీ సెల్ ఇసుకపట్ల శ్రీను, పాలేపు ధర్మ రావు పాల్గొన్నారు.

టీడీపీ గూండాగిరిని ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : వంగవీటి రంగాను హత్య చేయడంతో పాటు ముద్రగడ పద్మనాభంను మానసికంగా చంపేసి కాపులను టిడిపి నేతలు అణగదొక్కుతున్నారని టిడిపి నేతల గుండాగిరిని ఉపేక్షించేది లేదని వైసిపి కాపు నేతలు ధ్వజమెత్తారు. ఉప్పలగుప్తంలో శనివారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ ఇంటివద్ద విలేకరుల సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపు నాయకులు మాట్లాడారు. టిడిపి కాపులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని దానికి తాజాగా మంత్రి అంబటి రాంబాబు పై ఖమ్మంలో టిడిపి నేతలు దాడికి ప్రయత్నించారని పదే పదే కాపులపై దాడులకు దిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌లు యర్రంశెట్టి రామచంద్రరావు, జొన్నాడ శ్రీదుర్గ, ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసి కొంకి ఏడుకొండలు, సచివాలయాల మండల కన్వీనర్ కోటుం లోవరాజు ఉన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి వేదికలు

- హోరాహోరీగా రైఫిల్ షూటింగ్ పోటీలు
- బుల్లెట్ ధ్వనులతో మారుమ్రోగిన రాజమహేంద్రి స్కూల్

విశాలాంధ్ర - రాజానగరం : క్రీడలు మానసిక ఉల్లాసానికి వేదికలుగా నిలుస్తాయని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ టి.కె.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.మండలం లోని సంపతనగరం గ్రామంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ పాఠశాల ప్రగణంలో తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల 67వ ఎస్జిఎఫ్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి.దీంతో యువ క్రీడాకారులు రైఫిల్ తో తమ లక్ష్యాన్ని ఎక్కిపెట్టి హెూరాహెూరీగా పోటీల్లో కొనసాగేరు.క్రీడాకారులు రిఫైల్‌తో కాల్చడంతో తమ ప్రతిభను ప్రదర్శించడంతో బులెట్ శబ్దాలతో రాజమహేంద్రి స్కూల్ ప్రగణం మారుమ్రోగింది.

విజేతలు వీరే : రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రగాణంలో రెండు రోజులు పాటు జరిగిన 67వ ఎస్జిఎఫ్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ పోటీలలో అండర్ 14,17 మరియు19 బాలుర, బాలికాల విభాగంలో విజేతలుగా నిలిచిన విజేతలు. అండర్ 14 బాలుర ఓపెన్ సైట్ విభాగంలో ఎం.హర్ష అభిషేక్ తూర్పుగోదావరి జిల్లా ప్రథమ స్థానం, ఎల్.రామ్ జిగ్నేష్ కర్నూలు జిల్లా రెండో స్థానం, ఏవీఎస్. ఆర్.ఎస్.రెడ్డి కడప జిల్లా మూడవ స్థానంలో నిలిచారు. అలాగే అండర్ 14 బాలికల ఓపెన్ సైట్ విభాగంలో బి. నక్షత్ర కర్నూలు జిల్లా ప్రథమ స్థానం,వి.జారా కడప జిల్లా ద్వితీయ స్థానం, సి.జి. ప్రవల్లిక అనంతపురం జిల్లా తృతీయ స్థానంలో విజయం సాధించారు. అదేవిధంగా అండర్ 17 ఓపెన్ సైట్ బాలుర విభాగంలో బి.రాకేష్ రెడ్డి కర్నూలు జిల్లా ప్రథమ స్థానం,వై. అభినయ్ కడప జిల్లా ద్వితీయ స్థానం, కే.డి.నాగసాయి తూర్పుగోదావరి జిల్లా తృతీయ స్థానం సొంతం చేసుకున్నారు. అలాగే అండర్ 17 బాలికల ఓపెన్ సైట్ విభాగంలో వి. మన్విత కడప జిల్లా ప్రథమ స్థానం, ఎస్.కె. జహార్ తాజ్ కడప జిల్లా ద్వితీయ స్థానం, ఎం.సాయి ఐశ్వర్య కర్నూలు జిల్లా తృతీయ స్థానంలో నిలిచారు. అండర్ 19 బాలుర ఓపెన్ సైట్ విభాగంలో ఎస్.మహమ్మద్ యుబాయిద్ కడప జిల్లా ప్రథమ స్థానం, జి.వెంకట శశాంక్ రెడ్డి కడప జిల్లా ద్వితీయ స్థానం,ఈ.సుమంత్ కడప జిల్లా తృతీయ స్థానంలో నిలిచారు.అండర్ 19 సంవత్సరాల బాలికల ఓపెన్ సైట్ విభాగంలో వి. ఫిజా సుల్తానా కడప జిల్లా ప్రథమ స్థానం, ఎస్కే అహ్మద్ జహీత తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, బి. వెంకట సుబ్బలక్ష్మి కడప జిల్లా తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.దీనిలో భాగంగా విజేతలను పలువురు అభినందించారు.

కమ్యూనిస్టు భావజాలాన్ని కళాకారులు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు
- మతసామరస్యం కోరుతూ ప్రజానాట్యమండలి పాదయాత్రలు - రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంతి లక్ష్మణ్‌రావు

విశాలాంధ్ర - రాజమండ్రి : సామ్రాజ్యవాద విషసంస్కృతి పెరుగుతుందండంతో మానవీయ విలువలు క్రమంగా క్షీణిస్తున్నాయని దానికి ప్రత్యమాన్యంగా కమ్యూనిస్ట్ భావజలాన్ని కళాకారులు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపినిచ్చారు. అదివారము ఉదయం సిపిఐ కార్యాలయములో ప్రజానాట్యమండలి మూడు జిల్లాల సమావేశపు, కళాకారుడు ఇళ్ల అప్పారావు సంతాప సభ వి శ్యామ్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇళ్ల అప్పారావు చిత్రపటానకి ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు బొద్దు బుల్లబ్బాయి పులమాలలు వేచారు. అనంతరం అయిన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించింది. ముందుగా మధు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ పట్ల ఇళ్ల అప్పారావుకు ప్రగడ విశ్వాసం ఉండేదని అన్నారు. ప్రజానాట్యమండలి కళారూపాలూ మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. నేడు మతోన్మాదం పెట్రోగి పోతుందని ఇటువంటి దశలో మతసామర్యాలు పెంచాలని మధు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంతి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ అఖిల భారత ప్రజానాట్యమండలి ఇష్ట పిలుపు మేరకు డిసెంబర్ 18 నుండి 22 వరకు మతసామరస్యం కోరుతూ పాదయాత్రలు ఉమ్మడి జిల్లా వ్యాపతంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. జట్లసంఘము అధ్యక్షులు కుంద్రపు రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు మాట్లాడతూ అప్పారావు జట్లసంఘములో పనిచేశారని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గునేవారని పార్టీ ఆఫీస్ కు రక్షణకు వున్నారని వారు తెలిపారు ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని కార్మికలోకం జయప్రదం చేయాలని వారు పిలుపినిచ్చారు. ఇంకా ఈ సమావేశములో నగర సహాయ కార్యదర్శిలు సప్ప రమణ, సిడగం నౌరుజి, నల్ల రామారావు, ముప్పన కుమార్, సేపని రమణమ్మ , ఏసురాజు ప్రేమానందం, జిఎ రామారావు, రామకృష్ణ, అర్జున్ రావు తదితరులు ప్రసంగించారు

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయండి

దేగా ప్రభాకర్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు

విశాలాంధ్ర - రావులపాలెం : ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ ఆహ్వాన సంఘం సమావేశం ఆదివారం రావులపాలెం జట్లు సంఘం ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ కార్మికుల కోసం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం యుపిఎ 1 ప్రభుత్వంతో పోరాడి సాధించికొని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 100 పని దినాలు కలిపించేల చేయడం జరిగింది. ఈ సంఘం చేసిన పోరాటం ఫలితం అని అన్నారు, మరి ఇపుడు ఆ పథకాన్ని నిర్వీర్యం చేయాలని బడ్జెట్‌లో ప్రతీ సంవత్సరం కేటాయింపులు తగ్గించుకుంటూ వస్తుంది. ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వం, లక్ష కోట్ల రూపాయిలు ఖర్చు చేయాల్సిన ఈ పథకానికి 80 వేల కోట్లు, 60 వేల కోట్లు ఇలా రోజు రోజుకీ తగ్గిస్తూ ఉపాధి కూలీలకు సరైన ఉపాధి కల్పించకుండా చేస్తుంది. మరి దీని మీద పెద్ద ఎత్తున్న పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అని అందులో భాగంగా డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నవంబర్ 11, 12న జరగబోతున్న ప్రథమ జిల్లా మహాసభని విజయవంతంగా చేయాలన్నారు. అలాగే నవంబర్ 11న జరగబోయే మహా కూలిదండు ర్యాలీ నీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రామకృష్ణ, పార్టీ కార్యవర్గ సభ్యులు రవికుమార్, సమితి సభ్యులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారంటీ బాండ్లు పంపిణీ

విశాలాంధ్ర - రావులపాలెం : ఆదివారం డాబిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోనూ, రావులపాలెం మండలం దేవరపల్లి శివారు గంధంవారిపాలెం నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకంలో భాగంగా క్లస్టర్, యూనిట్ బూత్ ఇంఛార్జీలతో కలిసి బాండ్లను పంపిణీ చేసి ప్రజలకు భరోసా కల్పిస్తున్న రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జీ బండారు సత్యానందరావు.

మెడికల్ పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఉచిత ఆహారం, ఉపాధి, న్యాయం సహాయం, వైద్య సహాయం చేయుటలో మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ అందుబాటులో ఉంటుంది అని ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు అన్నారు. ప్రతి నెల 1తారీఖున ఇచ్చే మెడికల్ పెన్షన్‌ను ఆదివారం కొవ్వూరు మండలం, ధర్మవరం గ్రామంలో 8కుటుంబాలకు 7500 రూపాయలు గ్రామ వైసిపి నాయకులు ముళ్ళపూడి కాశీ, జాలాది రవికుమార్, ఎంపిటిసి రోహిణి, జొన్నకూటి నాగేశ్వరావు మాస్టర్, కోయే ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు జొన్నకూటి రవి కుమార్ చేతులు మీదుగా మల్లిపూడి ధనరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో తానేటి రమేష్, మొగంటి శ్రీను, దశిక దాసు తదితరులు పాల్గొన్నారు

దుగ్గన బాబ్జిని సస్పెండ్ చేయండి

కన్నబాబుకు ద్వారంపూడి లేఖ

విశాలాంధ్ర - కాకినాడ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షుడు దుగ్గన బాబ్జిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబును కోరారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే ద్వారంపూడితో పాటు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న కూడా కన్నబాబుకు దుగ్గన తీరుపై ఫిర్యాదు చేశారు. ప్రతిపక్ష పార్టీలతో కుమ్మక్కు కావడం, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న బాబ్జిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఎమ్మెల్యే ద్వారంపూడి సూచన నేపద్యంలో దుగ్గన బాబ్జి పై త్వరలోనే సస్పెన్షన్ వేటు పడనుంది.

జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం

సుంకర పావని తిరుమల కుమార్

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని అరెస్టు చేసీ 52 రోజులుగా అక్రమంగా జైలులో నిర్బందించినందుకు నిరసనగా "జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం" అనే కార్యక్రమంలో భాగంగా ఎక్స్ మేయర్ & కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలనీ, "నిజం గెలవాలని" నినాదాలు చేస్తు నిరసన తెలియజేయటమైనది. కార్యక్రమంలో సుంకర పావని వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, చల్ల పార్వతీ, పాలిక సత్య, నక్క జ్యోతి, రేలంగి లక్ష్మి, కనకం, దుర్గ, సత్యవతి, నిర్మల, రమణ, భ్రమరాంబ మొదలగు వారు పాల్గున్నారు.

కళ్ళు తెరిపిద్దాం నిజం గెలవాలి

విశాలాంధ్ర - దేవరపల్లి :గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నాయకత్వంలో దేవరపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటీ సాయిబాబు స్వగృహ వద్ద కళ్ళు తెరిపిద్దాం నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టారు ఆదివారం రాత్రి కళ్ళకు గంతలు కట్టుకొని పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు నిజం గెలవాలి సైకో పోవాలి అంటూ పెద్ద ఎత్తున దేశం నేతలు కార్యకర్తలు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు సుంకర దుర్గారావు యాగంటి సాయిబాబు కే రవి కుమార్ నందిగం బుల్లి రాజు ఉప్పలపాటి శివ యాగంటి వాసు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం టేకి జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులకు 1994-95 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆర్థికసాయమందించారు. బ్యాచ్ పూర్వ విద్యార్థి, ఎన్టీపీసీ ఇంజినీర్ గుత్తల వీరభద్రరావు ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు పూర్వ విద్యార్థుల కుటుంబాల వారికి రూ.50వేలు చొప్పున ఆర్థికసాయమందించారు. వారిని పలువురు అభినందించారు.

టీవీ డిబేట్లతో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో గందరగోళ పరిస్థితి

విశాలాంధ్ర - సీతానగరం: టీవీ డిబేట్లతో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో గందరగోళ పరిస్థితితులు ఏర్పడుతున్నాయని బీజీపీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. ఆదివారం వీరన్న చౌదరి విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నాయకులు చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసినప్పుడు అరెస్టు చేయించింది మేమే అని ప్రకటనలు ఇచ్చారని తర్వాత ప్రజలలో వ్యతిరేకత చూసి గ్రాఫ్ పడిపోవడంతో ఈ అరెస్టు తమకు సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం పై తోయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మద్యం అమ్మకాలలో లోపాలను పట్టుకోవడంతో ఆమెపై విమర్శలు చేయడం సరికాదని మద్యం అమ్మకాలను పారదర్శంగా ఉంచాలన్నారు. అధికార పార్టీ చంద్రబాబు ఫినిష్ తదితర పదాలు వాడడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాల యొక్క ఉద్యమాలను అణచివేయడం కాకుండా రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో ప్రతిపక్షాలు ప్రశాంతంగా ఉద్యమం చేసుకునే వాతావరణం నెలకొల్పాలని అన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి భీమ్ వీర్ పురస్కారం

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం గ్రామంలో గల పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కన్నూరి సతీష్ బాబుకి భీమ్ వీర్ పురస్కారం లభించింది. ఏలూరు జిల్లా ఏలూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో సతీష్ బాబుకు అల్ ఇండియా షెడ్యూల్ ట్రైబ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమ్ వీర్ అనే పురస్కారంతో సత్కరించారు.సతీష్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా అందించిన సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్సీ కుంభ రవిబాబు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమం జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి మహోత్సవాల్లో నీళ్ళు ఊరేగింపు

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవీ నవరాత్రి మహోత్సవం ముగింపు సందర్భంగా దేవరపల్లిలో గల పల్లపు వీధి రామాలయంలో ప్రతిష్టించిన అమ్మవారిని ఆదివారనాడు భారీ స్థాయిలో నీళ్ళు ఊరేగింపు నిర్వహించారు అమ్మవారిని ప్రత్యేక వాహనంపై ఉంచి మేళ తాళాలు బ్యాండ్ మేళాలు కరగ నృత్యాలు అఘోరాలు వేషధారణలో ప్రత్యేకంగా బ్యాండ్ మేళాలతో భారీ స్థాయిలో ఊరేగింపు నిర్వహించారు అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు అమ్మవారి సహస్రనామార్చన తదితర కార్యక్రమాలను శాస్త్రబద్ధంగా నిర్వహించారు ఆదివారం ఉదయం ప్రారంభమైన ఊరేగింపు మెలకవేది సినిమా హాల్ సెంటర్ బీసీ ఏరియా చంద్రబాబునాయుడు కాలనీ బాలదుర్గమ్మ ఆలయం వీధి సొసైటీ మీదుగా రాత్రి వరకు ఊరేగింపు కొనసాగింది ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు ఊరేగింపులో అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

సమాజసేవే పరమావధిగా సేవలు అందించాలి

విశాలాంధ్ర - అనపర్తి : సమాజ సేవే పరమావధిగా భావించి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోస్తాంధ్ర రెడ్డి యువజన విభాగ అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక టిజిఆర్ ఫంక్షన్ హాల్ లో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం, యువజన విభాగ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి, గౌరవ సలహాదారు తాడి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను కార్యవర్గంలో నియమించడం జరిగింది. కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మేడపాటి వెంకట రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తి పోతారెడ్డి, కార్యదర్శి మేడపాటి రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మీడియా కన్వీనర్ శివ శంకర్ రెడ్డి, యువజన విభాగం ఉపాధ్యక్షులు గొలుగూరి వీర్రెడ్డి, సత్తి లక్ష్మీనారాయణ రెడ్డి, మీడియా కో కన్వీనర్ గొలుగూరి తిరపారెడ్డి, టి సతీష్ రెడ్డి, హెల్త్ కార్యదర్శి నల్లమిల్లి ఆదిరెడ్డి, యువజన విభాగం సంయుక్త కార్యదర్శి మల్లిడి అబ్బాయి రెడ్డి, సబ్బెళ్ళ బుల్లి వెంకటరెడ్డిని నియమించారు.

వృద్ధాశ్రమంలో పెళ్లి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం కృష్ణం పాలెంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో శనివారం నాడు అనాధలకు పెళ్లి నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు గ్రామానికి చెందిన బడంగి బాబురావుకు ఐదు సంవత్సరాల క్రితం ప్రమాదంలో కాలు విరిగింది అప్పటినుండి కృష్ణపాలెంలో గల వృద్ధాశ్రమంలో ఉంటున్నాడు ధవళేశ్వరం గ్రామానికి చెందిన వచ్చు బచ్చు సుజాత బడంకి బాబురావును వివాహం చేసుకోవటానికి అంగీకరించింది. ఈ విషయాన్ని ఆశ్రమ నిర్వాహకురాలు జి శ్యామల దేవి దృష్టికి తెచ్చారు. శ్యామలాదేవి పెళ్లి పెద్దగా వ్యవహరించి అనాధలు ఇద్దరికీ గ్రామ పెద్దల సమక్షంలో శనివారం వివాహం జరిపించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు శ్యామలాదేవి గ్రామ ప్రముఖులు పెళ్లి సందర్భంగా అనాధాశ్రమలో వృద్ధులకు కొంతమంది స్థానికులకు భోజన ఏర్పాటు చేశారు. ఈ వివాహం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని శ్యామల దేవి తెలిపారు. ఉన్న వేడుకల్లో ఎంపీటీసీ సత్తి జగదీశ్వర్ రెడ్డి స్థానిక వైసీపీ నేత సత్తి సాయి ఈశ్వర్ రెడ్డి కడలి హైమావతి తదితరులు పాల్గొన్నార

చిన్నయ్య దొర సేవలు జనసేనకు అవసరం

విశాలాంధ్ర - సామర్లకోట : పెద్దాపురం నియోజకవర్గంలో సుశిక్షుతుడైన గోరకపూడి చిన్నయ్య దొర సేవలు జనసేన పార్టీకి ఎంతో అవసరం అని తమ పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని జనసేన రాష్ట్ర కమిటీ నాయకులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం చిన్నయ్యదొర ఇంటికి పార్టీ పెద్దాపురం ఇంచార్జి తుమ్మల బాబు తదితరులతో కలిసి కందుల దుర్గేష్ హాజరయ్యి చిన్నయ్యదొరతో చర్చించారు. ఈసందర్భంగా దుర్గేష్‌ను చిన్నయ్యదొర శాలువాకప్పి గణపతి ప్రతిమ అందించారు.

కనుల పండువగా బేతాళ ఉత్సవం

విశాలాంధ్ర - అంబాజీపేట : దసరా ఉత్సవాల్లో భాగంగా అంబాజీపేటలో జరిగే విజయ బేతాళ ఉత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండువగా సాగింది. మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోగల శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన 13 ప్రాంతాల నుండి వాహనాలను విద్యుత్ దీపాలతో అలంకరించి ఊరేగింపుగా అంబాజీపేట ప్రధాన కూడలికి తీసుకొచ్చారు. 57వ బేతాళ సంబరాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్యార్జున మోహన్రావు, శెట్టిబలిజ అభ్యుదయ సంఘ అధ్యక్షులు దొమ్మేటీ రామారావు లుతెలిపారు. పెచ్చటివారిపాలెం, శ్రీనివాస్ నగర్ నుండి గరుత్మంతుని వాహనాలు, శ్రీరామ్ నగర్ నుండి విజయదుర్గ, దొమ్మేటివారిపాలెం, పోతాయి లంక గ్రామాల నుండి ఆంజనేయస్వామి వాహనం, గంగలకురు మలుపు నుండి గణపతి, దొమ్మేటి వారి పాలెం నుండి శ్రీకృష్ణుడు, ఇటికాలమ్మ గుడి వీధి నుండి రాజహంస, కొత్తపాలెం హంస వాహనం, గుత్తులవారిపాలెం నుండి సింహ వాహనం, శ్రీనివాస నగర్ నుండి ఏనుగు, చెపిటివారిపాలెం నుండి షిరిడి సాయి, నందంపూడి గ్రామం నుండి రాజరాజేశ్వరి దేవి వాహనాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ప్రతి వాహనం ఊరేగింపులో గరగనత్యాలు, కేరళ వాయిద్యాలు, డిజె, తీన్మార్‌లతో పాటు యువకుల చెడి తాలింకానా విన్యాసాలతో ఆద్యంతం చూడ ముచ్చటగా సాగింది. అంబాజీపేట ప్రధాన కూడలిలో గల ఐదు ప్రాంతాలలో పాటకచేరిలు ఏర్పాటు చేశారు, సిఐ డి ప్రశాంత్ కుమార్, ఎస్ఐ ఏ చైతన్ కుమార్ ఆధ్వర్యంలో 8 మంది ఎస్ఐలు, 20 మంది ఎస్ఐలు, 130మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పంచాయతీ బూత్ ఇన్‌చార్జిల సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ, పి మల్లవరం పంచాయతీల బూత్ ఇంర్చార్జిలు సమావేశం క్లస్టర్ ఇంర్చార్జి మందాల గంగ సూర్యనారాయణ అధ్యక్షతన నిమ్మకాయల మూర్తి ఇంటిలో జరిగింది. ఈ సందర్భంగా నవంబర్ 1వ తేదీ నుంచి ఇంటి ఇంటికి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయు సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రతి కుటుంబం ఎంత లబ్ది చేకూరుతుందో తెలియజేసి వారికి బాండ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, యూనిట్ ఇంర్చార్జిలు జక్కల ప్రసాద్ బాబు, ధూళిపూడి సుబ్బారావు, బూత్ ఇంర్చార్జిలు అందరూ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఐ టిడిపి ప్రతినిధి ప్రసాద్, బూత్ ఇంర్చార్జిలకి శిక్షణ ఇచ్చారు.

ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : పక్షవాతానికి వెంటనే వైద్య చికిత్స అవసరం మెదడులో ఉన్న కణాలకు, రక్తనాళాలకు నష్టం జరిగి రక్తం సరఫరా కాకపోతే శరీరంలో కుడి లేదా ఎడమవైపు గాని ఉన్న అవయవాలు చచ్చు బడటాన్ని పక్షవాతం అంటామని ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బెజవాడ కామరాజు పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత 20 ఏళ్ల నుంచి ఆధునిక వైద్య చికిత్స అందుబాటులోకి రావడంతో పక్షవాతం వచ్చిన రోగులు సాధారణ జీవితం గడిపే అవకాశం ఉందన్నారు. రక్తనాళాలు మూసుకుపోవడం లేదా రక్తనాళాలు చిట్లడం వలన పక్షవాతం వస్తుందన్నారు. రక్తనాళాలు మూసుకుపోయి పక్షవాతం వచ్చిన రోగులలో 90 శాతం మంది తిరిగి సాధారణ జీవితం గడిపే అవకాశం ఉందన్నారు. సాధారణంగా 55 ఏళ్లు పైబడిన వారికి మాత్రమే పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డా కామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, యనమల రామం, సి శ్రీనివాసరావు, దాసరి శ్రీధర్, ద్వారంపూడి విపుల్ రెడ్డి, షబ్బీర్, వై కృష్ణ పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారి

విశాలాంధ్ర - ఆలమూరు : మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ఆలమూరు మండలంలోని మోదుకూరు గ్రామంలో డిడిటి దోమల మందు పిచికారి చేశారు. మలేరియా, డెంగ్యూ నివారణా చర్యలలో భాగంగా చొప్పెళ్ళ పిహెచ్సి వైద్యుల సూచనల మేరకు గ్రామంలో బ్లీచింగ్, దోమలమందును పిచికారి చేస్తున్నట్లు సర్పంచ్ పెంటపాటి శ్యామల వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో దోమకాటుతో వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. జ్వరం వచ్చిన వారు రక్త పరీక్షలు చేయించుకుని డాక్టర్ సలహా ప్రకారం మందులు వాడాలని తెలిపారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

అమృత కలశ యాత్రకు బీజేపీ నేతలు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రతి పౌరునిలోను దేశభక్తి నింపేందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని చేపట్టారని ఆలమూరు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఆదివారం అమృత కలశ యాత్రలో భాగంగా పార్టీ శ్రేణులు ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టితో కూడిన కలశాలను చేపట్టి విజయవాడకు అక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భాజపా కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి, తోరాటి ఆంజనేయులు, జిల్లా నాయకులు వడ్డీ దొరయ్య నాయుడు, మేడపాటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బళ్ళ చంట కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కిత్తనచెరువుకి చెందిన వైసిపి సీనియర్ నాయకులు బళ్ళ చంటి కుటుబసభ్యులను కలిసివారి మృతికి సంతాపం తెలియజేసిన ఉప్పలగుప్తం మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు. నివాళులు అర్పించిన వారిలో మండల ఎస్‌సెల్ అద్యక్షులు పోతుమూడి కొండబాబు, మండల యువజన విభాగం అధ్యక్షులు ఓగూరి విజయ కుమార్, మండల సచివాలయ కన్వీనర్ కోటుం లోవరాజు, వైసిపి నాయకులు ఊటాల రామాంజనేయులు, జనిపెల్ల సంపత్ కుమార్, దేవరపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

కళ్ళకు గంతలతో, కళ్ళు తెరిపిద్దాం.

విశాలాంధ్ర - ఉంద్రాజవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఆదివారం మండలంలోని గ్రామ గ్రామాన జగనాసురునికి కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ రిమాండ్ కు నిరసన లో భాగంగా రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కి కళ్ళు తెరిపిద్దాం అంటూ కళ్ళకు గంతలు కట్టుకుని, నిజం గెలవాలి అంటూ నినాదాలతో ఇళ్ల వద్ద నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఐదు నిమిషాల పాటు సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించిన కార్యక్రమానికి జనసేన పార్టీ సభ్యులు సైతం మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు పాలెం లో ఉప సర్పంచ్ నందిన శ్రీనివాస్, కాల్దారిలో ఈ సత్యనారాయణ, కే సుబ్బారావు, వేలివెన్ను ఏ సత్యనారాయణ, బి శ్రీనివాస్, చివటంలో రమేష్, పాండురంగ, దత్తుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కబేళాలకు తరలిస్తున్న పశువులు అడ్డుకున్న విశ్వహిందు పరిషత్

విశాలాంధ్ర - పిఠాపురం టౌన్ : అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న 9 లేగ దూడలను, ఒక గేదె దూడను విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ నాయకులు వేంకటేశ్వరరావు ఆయనకు వచ్చిన సమాచారం ప్రకారం స్థానిక మున్సిపల్ పార్కు దగ్గర అడ్డుకున్నారు. 100కు డయల్ చేసి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాటిని సంరక్షించవలసిందిగా పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పజెప్పారు. విశ్వహిందూ పరిషత్ నాయకుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఈ అక్రమ కబేళాలను నిర్వహించడం చాలా బాధాకరమని అన్నారు. అధికారులకు తెలిసిన ఆ కబేళాలను మూతపడే దిశగా అడుగులు వేయకపోవడం ఆంతర్యం ఏమిటని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.

బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జడ్పీటీసీ

విశాలాంధ్ర- కామవరపుకోట: కామవరపుకోట నందు ఉన్న బాలుర వసతి గృహాన్ని జడ్పిటిసి, జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ కడిమి రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాక్, అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టే ఆహార విషయంలో ఎటువంటి అలసత్వం వహించొద్దని తెలియజేశారు .జగనన్న ప్రభుత్వంలో విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, సొసైటీ అధ్యక్షులు సాయన కనకరాజు, ఎంపీటీసీలు బొల్లు సత్యనారాయణ, పొలిమెట్ల ప్రశాంత్, కన్నా, మేడంకి చిన్న, డాక్టర్ సుబ్రహ్మణ్యం, వార్డ్ సభ్యులు సిద్ధిరాజు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 10 వరకు స్వమిత్వ ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర బుట్టాయిగూడెం : స్వమిత్వ సమగ్ర సర్వేను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ గ్రామ పంచాయతీ కార్యదర్శులను, విస్తరణ అధికారులను ఆదేశించారు. స్వమిత్వ జిల్లా ప్రగతి రాష్ట్రస్థాయిలో అధ్వాణంగా ఉందని, 664 గ్రామాలలో డ్రోన్ ఫ్లై పూర్తయినా 36 కాలమ్ నమూనాలో పూర్తి కావల్సిన గృహ ప్రాథమిక సమాచారం 271 గ్రామాలలో మాత్రమే పూర్తి అయ్యిందని డీపీఓ అన్నారు. డివిజన్ వారీగా చుస్తే ఏలూరు డివిజనులో 140, జంగారెడ్డిగూడెంలో 83, నూజివీడు డివిజనులో 54 గ్రామ పంచాయతీలలో ప్రాథమిక సర్వే పూర్తి చేయవల్సి ఉందన్నారు. జిల్లాలో పెదవేగి, పెదపాడు, భీమడోలు, ఏలూరు, ఉంగుటూరు, పోలవరం, చాటరాయి తదితర మండల ప్రగతి స్వమిత్వలో బాలేదన్నారు, ఈ నెల 27 నుండి నవంబర్ 10 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 36 కాలమ్ ప్రాథమిక గృహ సర్వేతో పాటు గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వ్యాలీడేషన్, క్వాలిటీ చెక్, 13 నోటిఫికేషన్, రికార్డు అఫ్ రైట్స్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని స్వమిత్వ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలి సిద్ధం చేసామన్నారు. పంచాయతీ రాజ్, సర్వే సిబ్బంది సమన్వయంతో జరగవల్సిన ఈ సర్వేలో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు, విస్తరణ అధికారులు తమకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని లేని పక్షంలో విధులకు నుండి సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడనన్నారు. స్వమిత్వ సర్వే ప్రగతిపై టెలీకాన్ఫెరెన్స్ ద్వారా రోజువారీ ప్రగతిని విస్తరణ అధికారులు, కార్యదర్శులతో సమీక్షించడం జరుగుతుందని డీపీఓ అన్నారు. బుట్టాయిగూడెం మండలం, అంతర్వేదిగూడెం పంచాయతీ, జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం పంచాయతీ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న స్వమిత్వ గృహాల సర్వేను తనిఖీ చేసి కొలతలు నమోదు చేసారు. అనంతరం ప్రగతిని సమీక్షించారు. స్వమిత్వ సర్వే ద్వారా ప్రజలకు ఎంతో మేలని, ప్రభుత్వ ప్రధాన అజెండా అంశమైన స్వమిత్వ సర్వేని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో గడువులోపు పూర్తి చేస్తామన్నారు.

జిల్లాలో ఇంటింటికీ వైద్యసేవలు....

విశాలాంధ్ర ఏలూరు: జిల్లాలో ఇప్పటివరకు 15,07,536 మంది ఆరోగ్య వివరాలు సర్వే చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. శర్మిష్ట ఆదివారం విలేకరులకు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతంలో 440,పట్టణ ప్రాంతాలలో 26 కలిపి మొత్తం 466 శిబిరాలు నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరాలలో 1,79,536 మందిని పరీక్షించగా అందులో 2,886 మందిని వివిధ ఆరోగ్యశ్రీఆస్పత్రులకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశామన్నారు. ఈ శిబిరాలలో 127 రకాల మందులను అందుబాటులో ఉంచామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలరోజులకు సరిపడా ఔషధాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్కో పీహెచ్సీ పరిధిలో 3నుంచి 4 శిబిరాలు పెట్టాలని నిర్ణయించామన్నారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో కంటి వైద్యం కోసం వస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగా ఉండటంతో ప్రతి వైద్య శిబిరంలోనూ నేత్ర వైద్యుని నియమించామన్నారు. వైద్య సేవల్లో ఎటువంటి లోటూరాకుండా ఉండేందుకు ప్రతి శిబిరాన్ని వైద్యసిబ్బందితో పాటు మండల అధికారులు, ప్రత్యేక అధికారి పర్యవేక్షించేలా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిజగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పదిడెస్క్ లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఒకటి హెల్ప్,రెండోది రిజిస్ట్రేషన్ కాగా, ఎంబీబీఎస్ వైద్యులు,స్పెషలిస్టులు, నేత్ర వైద్యులు, పరీక్షలు, మందులు,సర్వేలో పాల్గొనని వారికి బీపీ, షుగర్ చెక్ చేసేందుకు వేర్వేరు డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే, ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా, వినియోగించుకోవాలని, తెదేపా మండల అధ్యక్షుడుపారేపల్లి నరేష్ పేర్కొన్నారు. బయ్యన గూడెం గ్రామంలో ఆదివారం జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కాటన్ దొర హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాలను మెరుగుపరచడం కోసం గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను గ్రామాల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచానికే దిక్సూచిగా భారత నారీ

- జీఎస్ఎల్ ఆసుపత్రిలో ఘనంగా నారీ శక్తి సమ్మేళనం
- సేవికా సమితి అఖిల భారత ప్రాంత కార్య వాహిక అన్నదానం సీతా గాయత్రి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రాచీన కాలం నుంచి ప్రస్తుత ఆధునిక కాలం వరకు దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రపంచములోని ఇతర స్త్రీల కంటే అత్యున్నత స్థాయిలో ప్రతిభ కనబరిచి యావత్ ప్రపంచానికే దిక్సూచిగా భారతనారీ నిలిచిందనీ సేవికా సమితి అఖిల భారత ప్రాంత కార్య వాహిక అన్నదానం సీతా గాయత్రి అన్నారు.మండలంలోని జిఎస్ఎల్ వైద్య కళాశాలలో ప్రంగణ వేదికగా అఖిల భారత మహిళా సమన్వయ యోజన గోదావరి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నారీ శక్తి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ అటువంటి భారతవని కాల క్రమేణా పశ్చిమ దేశాల ప్రభావతంతో భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భారతీయ స్త్రీలలో కనుముగవుతున్న వేళ వాటిన కాపాడుకోవడానికి మహిళల సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషంచ దానికి మహిళలను జాగృతం చేయడానికి మహిళా సమన్వయం వేదిక ఆధారంగా ఈ నారీ శక్తి సమ్మేళనం దోహదపడుతుందన్నారు.అనంతరం బృందాల వారిగా చర్చ జరిపారు.అలాగే మహిళలకు సంబధించిన వివిధ అంశాలలో పేపర్ ప్రెజెంటేషన్, అభిప్రాయాలు నిర్వహించారు.దీనిలో భాగంగా అతిధులకు దుశ్శలువ కప్పి ఘనంగా సత్కరించారు. విశిష్ట అతిథిగా సామాజిక ఆధ్యాత్మిక వేత్త అనంత లక్ష్మి,గౌరవ అతిథిగా గన్ని కాశింభి పాల్గొనీ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న సుమారు రెండు వేల మంది మహిళలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : సరైన నీటి వసతి లేక వందల ఎకరాల పంటను రైతులు నష్టపోయారని వెంటనే వారిని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటనలు చేయటమే కానీ కనీసం అంచనా వేసిన దాఖలాలు లేవన్నారు. ఏ పంటకు ఎకరానికి ఎంత నష్ట పరిహారం ఇస్తారనేది స్పష్టత లేదన్నారు. ఆరుగాలం పండించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులను పైపై మాటలతో కాకుండా పూర్తి భరోసాగా వారికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. తెలంగాణలోని ప్రాజెక్ట్ కింద ఉన్న ఆంధ్రాలోని కాలువలను వెంటనే మరమ్మత్తులు చేసి రైతులు మరింత నష్టపోకుండా చూడాలన్నారు. రైతులు వ్యవసాయానికి బ్యాంకుల ద్వారా తెచ్చిన అప్పులను వెంటనే రద్దు చేయాలన్నారు. మరల వ్యవసాయం కొనసాగించటానికి విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు. నిర్వాసిత ప్రాంతమని సాకును చూపిస్తూ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను వేరు చేయటం సమంజసం కాదన్నారు. అసమానతలు లేని అభివృద్ధి కొరకు పాడేరు నుంచి బస్సు యాత్ర సిపిఎం తలపెట్టిందన్నారు. నవంబర్ 6న కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో నిర్వహించే బస్సు యాత్రను, యాత్ర ముగింపు సందర్భంగా నవంబర్ 15న విజయవాడలో జరిపే సమగ్రా అభివృద్ధి సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, జిల్లా నాయకులు మడివి దుర్గారావు, కుక్కునూరు మండల కార్యదర్శి ఎర్రంశెట్టి నాగేంద్ర, లక్ష్మయ్య, కారం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కృత్రిమ చేతులు

విశాలాంధ్ర -భీమవరం: ఎల్లన్ మెడోస్ ప్రొటస్టిక్ హ్యాండ్ పౌండేషన్ అధ్వర్యంలో మంగళగిరి లయన్స్ క్లబ్ దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టిందని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ డైరెక్టర్ జి.సి.హెచ్.ప్రభాకర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ చేతులు బయటి మార్కెట్ లో రు.36,000 ధర పలుకుతుందని ఎల్లన్ మెడోస్ ప్రొటస్టిక్ హ్యాండ్ పౌండేషన్ దీన్ని ఉచితంగా అందిస్తుందని ఆయన తెలిపారు. మోచేయి క్రింద కనీసం నాలుగు అంగుళాలు చెయ్యి ఉన్న దివ్యాంగులు శిభిరంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7207403150 సంప్రదించాలని ఆయన కోరారు.

టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ జనరల్ బాడీ సమావేశం...



విశాలాంధ్ర పాలకొల్లు: బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై పాలకొల్లులో ఆదివారం టిడిపి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. కష్టకాలంలో టిడిపి క్యాడర్ మరింత బాధ్యతాయుతంగా పనిచేసి టిడిపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే నిమ్మల పర్యవేక్షించారు.

వెంకటాపురం గ్రామంలో మహాశక్తి

విశాలాంధ్ర - పాలకొల్లు: చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పేరుతో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షించదగ్గ విషయమని టిడిపి పాలకొల్లు మండల మహిళా అధ్యక్షురాలు ద్రాక్షారపు జ్యోతి అన్నారు. ఆదివారం పాలకొల్లు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మహాశక్తి కార్యక్రమం జరిగింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని మహాశక్తి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఇంటింటా పర్యటించి మినీ మ్యానిఫెస్టో ను వివరించారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నిజం గెలవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని "నిజం గెలవాలి" అంటూ మండలంలో రాజవరం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుదగాని సత్యనారాయణ, అధ్యక్షతన, మాజీ సర్పంచ్ వాడపల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన నిర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ అధికారంలోకి వచ్చేస్తుందో అనే భయంతో తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఏ తప్పు చేయకుండానే, ఆయనను అక్రమంగా అరెస్టు చేసి, కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.